- లోక్‌సభలో రచ్చ.. నినాదాల మధ్య మోదీ ప్రసంగం
- నూతన న్యాయ చట్టాలపై 'నో కామెంట్': సీజేఐ
- పరీక్షకు 2 గంటల ముందు ప్రశ్నపత్రం ఖరారు
- కేజ్రీ బెయిల్‌పై సీబీఐకి హైకోర్టు నోటీసులు
- అదానీ వివాదం- హిండెన్‌బర్గ్‌కు సెబీ నోటీసులు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


బుధవారం WEDNESDAY 3.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 08 ‖ వెల (Price) రూ.6.50

ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి ఉదయం 7-11 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: రోహిణి తెల్లవారుజామున 4-08 వరకు. వర్జ్యం: రాత్రి 8-18 నుంచి రాత్రి 9-53 వరకు. రాహుకాలం: పగలు 12-20 నుంచి పగలు 1-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-54 నుంచి పగలు 12-46 వరకు. అమృతకాలం: రాత్రి 12-59 నుంచి రాత్రి 2-33 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

విజయవంతంగా పదవీకాలం పూర్తిచేసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్లను మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సత్కరించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

# నేను తెచ్చిన తెలంగాణనూ చెరిపేస్తరా?

- కాంగ్రెస్ రాగానే కరెంటు కోత, తాగునీటి కొరత
- రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య బాధ కలిగిస్తున్నది
- అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకోసం నిలబడాలె
- రాష్ట్రంలో నియోజకవర్గాల సంఖ్య 160కి చేరే అవకాశం
- ఈసారి అధికారంలోకి వస్తే 15 ఏండ్లు పాటు బీఆర్‌ఎస్సే
- త్వరలో అన్ని స్థాయిల్లో పార్టీ కమిటీల నిర్మాణం: కేసీఆర్

హైదరాబాద్, జులై 2 (నమస్తే తెలంగాణ): రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని, అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామంటున్నారని, కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దానిని కూడా చెరిపేస్తరా? అని బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏండ్లు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి పిచ్చిపిచ్చి పనులు చేసి ప్రజలతో ఛీ అనిపించుకునే లక్షణం కాంగ్రెస్ సొంతమని ఎద్దేవా చేశారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత అలాగే జరిగిందని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ › 2వ పేజీలో

## గత ప్రభుత్వ సమాచారాన్ని తీసేస్తరా?



- అదంతా ప్రజల ఆస్తి.. కాపాడాల్సిన బాధ్యత సీఎస్‌దే
- ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి సమాచారం తొలగింపుపై కేటీఆర్ ఆగ్రహం › 2

# ఫిరాయింపులకు నేను వ్యతిరేకం

- అసెంబ్లీ స్పీకర్ హోదాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతా
- బీఆర్‌ఎస్ ఫిర్యాదు చేస్తే రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తా
- ఓ పార్టీ నుంచి గెలిచినవ్యక్తి ఆ పార్టీకే అండగా ఉండాలి
- పాడి కౌశిక్‌రెడ్డి విజిటర్‌గా వచ్చి దానంపై ఫిర్యాదుచేశారు
- ఆ పిటిషన్‌పై అతి త్వరలో నిర్ణయం తీసుకుంటా
- ఓ చానల్ ఇంటర్వ్యూలో స్పీకర్ గడ్డం ప్రసాద్



హైదరాబాద్, జూలై 2 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తానని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ స్పష్టంచేశారు. స్పీకర్ హోదాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా తన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విజిటర్‌గా వచ్చి దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారని, త్వరలోనే దానిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవల జరుగుతున్న పార్టీ ఫిరాయింపులను ఎలా చూస్తారు అని ప్రశ్నించగా.. 'పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తా. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును బట్టి ఓ పార్టీ › 10వ పేజీలో

## సత్సంగ్‌లో తొక్కిసలాట

# 116 మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్ హాథ్రస్‌లో పెను విషాదం

- భోలే బాబా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రమాదం
- పాదాలు తాకేందుకు పోటీ.. తొక్కిసలాట
- గాయాలు, ఊపిరి అందక అక్కడికక్కడే మృతి
- మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే

ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో పెను విషాదం చోటు చేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 116 మంది ప్రాణాలు కోల్పోయారు. తాము నమ్మే గురువు పాదాలను తాకే ప్రయత్నంలో అమాయక భక్తులు ప్రాణాలు విడిచారు. తొక్కిసలాటలో చిక్కుకొని వందలాది మంది విలవిల్లాడారు. అనేక మంది దవాఖానల్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు, గాయపడ్డ వారి హాహాకారాలతో ఆ ప్రాంతం హృదయవిదారకంగా మారింది. › 7



యూపీలోని హాథ్రస్‌లో తొక్కిసలాట జరిగిన ఫుల్‌రాయ్ నుంచి భక్తుల మృతదేహాలను ఓ బస్సులో తరలిస్తున్న పోలీసులు

# ఆర్టీసీలో 3035 కొత్త కొలువులు

టీజీపీఎస్సీ ద్వారా నియామకాలు



హైదరాబాద్, జులై 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ)లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ › 12వ పేజీలో

## 10వేల మంది టీచర్లు పాత స్థానంలోనే

- బదిలీలైనా సెప్టెంబర్ దాకా రిలీవ్ లేనట్టే
- సెకండరీ గ్రేడ్ టీచర్లకు తీరని నష్టం › 9



నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజ్‌భవన్‌ను ముట్టడించిన బీఆర్‌ఎస్‌వీ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# సర్కారు ఉక్కుపాదం

- నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం మంకుపట్టు
- మానవీయంగా ఆలోచిస్తే లక్షల మందికి మేలు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే అత్యధికం
- అయినా పరిష్కారానికి చొరవచూపని సర్కారు
- పోలీసుల సాయంతో ఆందోళనల అణచివేత

హైదరాబాద్, జూలై 2 (నమస్తే తెలంగాణ): నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నది? పోలీసులను ఉపయోగించి మరీ ఉక్కుపాదం ఎందుకు మోపుతున్నది? వారేమైనా గొంతెమ్మ కోరికలు కోరుతున్నారా? నిజంగానే అవి నెరవేర్చలేనివా?.. ప్రస్తుతం రాష్ట్ర ప్రజల్లో ముఖ్యంగా › 2వ పేజీలో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### 11 మంది నక్సల్స్ మృతి

› 7

## అదానీ కోల్ మాల్‌పై దర్యాప్తు!

విజిలెన్స్ విచారణకు తమిళనాడు అనుమతి

బొగ్గు దిగుమతుల్లో 3 వేల కోట్ల అక్రమాలు!



హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో, యాంటీ నార్కోటిక్ బ్యూరో కొనుగోలు చేసిన 155 వాహనాల శ్రేణిని మంగళవారం జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# చర్చలతోనే సహకారం

- మీతో భేటీకి నేనూ సిద్ధం.. ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి లేఖ
- 6న ప్రజాభవన్‌లో సమావేశమవుదామని ఆహ్వానం › 10

# విలీన గ్రామాలను వెనక్కి తీసుకురండి

సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్, జులై 2(నమస్తే తెలంగాణ): ఏపీలో విలీనమైన ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకుల పాడు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. 6వ తేదీన ఏపీ సీఎంతో రేవంత్‌రెడ్డి భేటీ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విలీన గ్రామాల సమస్యను ప్రస్తావిస్తూ రేవంత్‌రెడ్డికి తుమ్మల లేఖ రాశారు. భద్రాచలం రామాలయం దేవస్థానం భూములు పురుషోత్తమపట్నం గ్రామంలో ఉండటంతో ఆ భూములపై పర్యవేక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నట్టు లేఖలో పేర్కొన్నారు.

## ఏపీ ఆధీనంలోని ఆస్తుల స్వాధీనానికి చర్యలు

హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహాల సమాచారాన్ని సిద్ధం చేయండి: కోమటిరెడ్డి › 10


## ఏడు మండలాల సంగతి

# ముందు తేల్చాలి



- ఆ తర్వాతే చంద్రబాబుతో చర్చించాలి
- బాబుపై ఒత్తిడి తెస్తే మనవి మనకొస్తాయి
- కాంగ్రెస్ పాలనలో పల్లెలు అధ్వానం
- పారిశుధ్యం లేక రోగాల విజృంభణ
- రైతు ఆత్మహత్యపై విచారణ జరపాలి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, జూలై 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాలపై తేల్చాకే ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి చర్చించాలని బీఆర్‌ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఏడు మండలాలు, లోయర్ సీలేరును ఏపీలో కలపడాన్ని అప్పట్లో కేసీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి సహచరుడు చంద్రబాబు మీదనే ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడి ఉన్నదని, కాబట్టి చంద్రబాబుపై ఒత్తిడి చేసి తెలంగాణ కోల్పోయిన ఏడు మండలాలు, లోయర్ సీలేరు మనకు వచ్చేలా చేయాలని రేవంత్‌ను కోరారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడు › 3వ పేజీలో






# రేపు క్యాబినెట్ విస్తరణ?

10మంది ఆశావహుల్లో ఆ నలుగురెవరో!

- మరోసారి ఢిల్లీకి సీఎం, డిప్యూటీ సీఎం
- రేవంత్ హస్తినకు వెళ్లడం ఇది 16వసారి
- మంత్రుల సంఖ్య పదిహేడా? పద్దెనిమిదా?

హైదరాబాద్, జూలై 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మంత్రివర్గ విస్తరణను గురువారం చేపట్టేందుకు ముహూర్తం దాదాపు ఖరారు అయినట్టు అధికార కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. మంత్రిమండలిలోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ముఖ్యనేతలతో అధిష్ఠానం చర్చించింది. రాష్ట్ర నేతల నుంచి అభిప్రాయాలను తీసుకున్న అధిష్ఠానం పెద్దలు, వారు సూచించిన పేర్లను పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, › 10వ పేజీలో

## మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పీసీసీ పీఠం?



అధిష్ఠానం ఖరారు చేసినట్టు సమాచారం › 10

# దళిత జడ్పీటీసీకి ఘోర అవమానం



దళితబంధు ఇవ్వాలని రాసి ఉన్న టీషర్ట్ ధరించి వచ్చిన జడ్పీటీసీ సభ్యుడు శ్యామ్‌ను కరీంనగర్ జడ్పీ సమావేశం నుంచి బయటకు పంపుతున్న పోలీసులు

- దళితబంధు ఇవ్వాలంటూ రాసిన టీషర్టుతో జడ్పీ సమావేశానికి
- జమ్మికుంట జడ్పీటీసీ సభ్యుడిని గేటు వద్దే అడ్డుకున్న పోలీసులు
- చైర్‌పర్సన్ చెప్పినా జిల్లాపరిషత్ మీటింగ్‌కు అనుమతి నిరాకరణ
- ఇది ప్రజాప్రతినిధులందరినీ అవమానించడమే.. కౌశిక్‌రెడ్డి ధ్వజం
- సమావేశం మధ్యలోనుంచే వెళ్లిపోయిన కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జూలై 2 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జడ్పీ సర్వసభ్య సమావేశం సాక్షిగా ఓ దళిత జడ్పీటీసీ సభ్యుడికి ఘోర అవమానం జరిగింది. కరీంనగర్ జడ్పీ చివరి సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధుకు సంబంధించిన సుమారు 4,500 మందికి రెండో విడత గ్రాంట్ రావాల్సి ఉన్నది. వాటిని విడుదల చేయాలని అక్షరాలతో ముద్రించిన టీ షర్టును వేసుకొని జమ్మికుంట జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాం శ్యామ్ సమావేశానికి వెళ్లేందుకు గేటు వద్దకు వచ్చారు. దీనిని గమనించిన పోలీసులు ఆయనను › 2వ పేజీలో